

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త


## సిఐటియు దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి

**-సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బుస్స చంద్రయ్య**

**కొడంగల్, మే 8, ప్రభాతవార్త:** ఈనెల 20న సిఐటియు ఆధ్వర్యంలో నిర్వహించే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బుస్స చంద్రయ్య పిలుపునిచ్చారు. గురువారం కొడంగల్‌లో సమ్మెకు సంబంధించిన పోస్టర్‌ను మున్సిపల్ కార్మికులతో కలిసి విడుదల చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులకు నష్టాన్ని కలిగిస్తున్న నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ వెంటనే ఆపాలని డిమాండ్‌చేశారు. అలాగే కాంట్రాక్టు విధానాన్ని రద్దుచేసి కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలన్నారు. ఉద్యోగ భద్రత కల్పిస్తూ ఎనిమిది గంటల పనిదినాన్ని అమలుచేస్తూ బోనస్, ఈఎస్ఐ చట్టాలతో వేదన సీలింగ్స్ పరిమితి పెంచాలన్నారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ బలరాంనాయక్‌కు వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందించారు. కార క్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు పకీరప్ప, ఉపాధ్యక్షులు మొగులప్ప, కార్యదర్శి రమేష్, సహాయకార్యదర్శి మహేష్, వెంకటలక్ష్మి, సుగుణమ్మ, విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి సెమినార్‌ను జయప్రదం చేయండి

**-బుద్దుల జంగయ్య పిలుపు**

**షాద్‌నగర్ రూరల్, మే 8, ప్రభాతవార్త:** సిపిఐ 100 సంవత్సరాల ఉత్సవాల్లో భాగంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో చేవేళ్ల నియోజకవర్గ కేంద్రంలో ఈ నెల 10వ తేదిన జిల్లా స్థాయి సెమినార్‌ను నిర్వహించడం జరుగుతుందని, ఈకార్యక్రమాన్ని జయప్రదం చేయాలని బికెఎంయు జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్దుల జంగయ్య పిలుపునిచ్చారు. ఈమేరకు గురువారం షాద్ నగర్ పట్టణంలోని ఎంపిడిఓ కార్యాలయం ఆవరణలోని అంబేద్కర్‌విగ్రహం వద్ద సెమినార్ కరపత్రాలను విడుదల చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రపంచంలో ఎక్కడా లేని కులవ్యవస్థ మన భారతదేశంలలో ఉందని, ప్రస్తుతకాలంలో కులాలకు అతీతంగా వృత్తులు చేపడుతున్నా కుల వ్యవస్థ పోలేదని అన్నారు. కులతత్వం, మతతత్వం రాజకీయాలను శాసిస్తున్నాయని, కుల వివక్షత అంటరానితనం గ్రామాలలో పట్టిపీడిస్తున్న పరిస్థితి ఉందన్నారు. ప్రజలు పెద్ద ఎత్తున హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## భారత సైన్యానికి సెల్యూట్

**-పరిగి ఎమ్మెల్యే టిఆర్ఆర్**



సంఘీభావ ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి, తదితరులు

**పరిగి, మే 8, ప్రభాతవార్త:** పరిగిలోని కొడంగల్ చౌరస్తాలో పరిగి ఎమ్మెల్యే, డిసిసి అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో, భారతసైన్యం చేపట్టిన "ఆపరేషన్‌సింధూర్" నేపథ్యంలో భారతసైన్యానికి సంఘీభావంగా జాతీయ జెండాలతో ప్రదర్శన నిర్వహించారు. వారు మాట్లాడుతూ, పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత ఆర్మీ ఆపరేషన్ సింధూర్ ద్వారా ఉగ్రవాదులను అంతమొందించడం గర్వంగా ఉందన్నారు. వ్యూహాత్మకంగా మెరుపుదాడులతో పాకిస్తాన్‌లోని 9 ఉగ్రవాదస్థావరాలపై దాడులుచేసి విజయవంతంగా ఆపరేషన్ పూర్తిచేయడంపై ఇండియన్ ఆర్మీ,ఎయిర్‌ఫోర్స్,నేవీ బలగాలకు దేశపౌరులంతా సెల్యూట్ చేయాలన్నారు. భారతదేశ పౌరులను, ఎల్లవేళలా దేశాన్ని కాపాడుతున్న ఇండి యన్ ఆర్మీ సేవలను ఎప్పటికీ కూడా మర్చిపోలేమని, భారతదేశ చరిత్రలో ఇండియన్ ఆర్మీ పోరాటం లిఖించబడుతుందని అన్నారు. తను కూడా ఒక ఆర్మీకుటుంబం నుంచి వచ్చానని, దేశభద్రత విషయంలో పార్టీలకు అతీతంగా మద్దతుయిస్తామని, రాజకీయాలను పక్కనపెట్టి దేశరక్షణ మొదటి ప్రాధా న్యతగా భావిస్తున్నామని తెలిపారు. కేంద్రప్రభుత్వం తీసుకునే ఏనిర్ణయానికి అయినా మద్దతు పలుకుతామని తెలిపారు.

## భూభారతి చట్టం ప్రజలకు చుట్టం

**-షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**



పర్వతాపూర్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**కొందుర్గు, మే 8, ప్రభాతవార్త:** రైతులు ఎదుర్కొంటున్న భూసమస్యలను పరిష్కరించేందుకు ఏర్పాటు చేసిన భూభారతి చట్టం ప్రజలకు చుట్టం లాంటిదని రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థల చైర్మన్, స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. గురువారం మండల పరిధిలోని పర్వతాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల శ్రేయస్సు కోసమే రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి భూభారతి చట్టాన్ని తీసుకువచ్చి దానిని అసెంబ్లీ సాక్షిగా చట్టబద్ధత కల్పించారని అన్నారు. మండలంలో ఎలాంటి భూసమస్యలు లేకుండా పరిష్కరించాలనే సదాశయంతోనే కొందుర్గు మండలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి గ్రామగ్రామానికి అధికారుల బృందం వచ్చి సదస్సులు నిర్వహిస్తున్నారని అన్నారు. రైతులు తమ భూపరమైన సమస్యలను లిఖితపూర్వకంగా అధికారులకు అందజేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో షాద్‌నగర్ రెవెన్యూ డివిజన్ అధికారిణి ఎన్.ఆర్.సరిత, తహసీల్దార్ కె.రమేష్ కుమార్, కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, మాజీ ఎంపిటిసి బుద్దోలు మంజుల మల్లేష్‌గౌడ్, వివిధపార్టీల నాయకులు శ్రీకాంత్‌రెడ్డి, కాశ జంగయ్య, శ్యాంసుందర్‌లు పాల్గొన్నారు.

## అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు

**-ప్రాజెక్టు డైరెక్టర్ క్రిష్ణయ్య**



ఇందిరమ్మ ఇళ్లను పరిశీలిస్తున్న అధికారులు

**పెద్దేముల్, మే 8, ప్రభాతవార్త:** అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్ క్రిష్ణయ్య అన్నారు. గురువారం పెద్దేముల్ మండలం కందనెల్లిలో నిర్మాణం చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల స్థలాలను డిప్యుటీ ఇంజనీర్ కలీమొద్దిన్‌తో కలిసి ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మొదటి జాబితాలో మంజూరైన ఇళ్ల లబ్దిదారులు ఇళ్ల నిర్మాణం చేపట్టే విధంగా చూడాలని అన్నారు. ఇంటి నిర్మాణానికి దశలవారీగా ప్రభుత్వం బిల్లులు చెల్లిస్తుందని అన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారమే ఇంటి నిర్మాణం చేపట్టాలని సూచించారు. ఈకార్యక్రమంలో యంపిడిఓ రతన్‌సింగ్, మండల విద్యాధికారి నర్సింగ్‌రావు, మండల హౌసింగ్ ఇంజనీర్ యండి రహీం, పంచాయతీ కార్యాదర్శి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## వాటర్ ఎయిడ్ ఇండియా ఆశావర్కర్‌లతో అవగాహన కార్యక్రమం

**మొయినాబాద్, మే 8, ప్రభాతవార్త:** గ్రామాల్లో ఉండే ఆశావర్కర్లకు, ఎన్ఎమ్‌లకు హైజినిక్ ఫుడ్, త్రాగునీరు, పరిశుభ్రత గూర్చి ప్రజలకు అవగాహనకల్పించాలని, మొయినాబాద్ మున్సి పాలిటీలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో అవగాహన సదస్సు ఏర్పాటుచేసిన వాటర్ ఎయిడ్ ఇండియా సంస్థ ఆర్గనైజర్లు, గురువారం మొయినాబాద్ మున్సిపాలిటీలో ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో మున్సిపాలిటీ, మండలంలోని వివిధగ్రామాల ఆశావర్కర్లకు, ఎన్ఎమ్‌లకు ప్రజల ఆరోగ్యవిషయాలను గూర్చి అవగాహన కార్యాక్రమం ఏర్పాటుచేశారు. ఈకార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డా.అన్నపూర్ణ, సూపర్‌వైజర్ ఎన్ఎమ్ ఆశావర్కర్, వాటర్ ఎయిడ్ సిబ్బంది, మోహన్, వాహెద్, రజిత పాల్గొన్నారు.

## కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు

**శంకర్‌పల్లి, మే 8, ప్రభాతవార్త:** తమ భూములను తమకు తిరిగి ఇప్పించాలని డిమాండ్ చేస్తూ గిరిజనులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు గురువారంతో 118వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన రిలే నిరాహార దీక్షలో కొండకల్ తండావాసులు కూర్చున్నారు. అనంతరం పలువురు గిరిజనులు మాట్లాడుతూ గిరిజనులకు సంబంధించిన 82 ఎకరాల భూమిని బడా పారిశ్రామికవేత్తలు కబ్జా చేశారని ఈ విషయమై దీక్షలు చేస్తుంటే ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తమ భూమిలోను తమకు పెరిగిపించాలని లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు మరి ఉద్యోగం చేస్తామని హెచ్చరించారు.

# ఆపరేషన్ సింధూర్ పైనే సర్వత్రా ఆసక్తి

**-దేశవ్యాప్తంగా సంబరాలు చేసుకొన్న ప్రజలు**

**-టివి చానళ్లకు అతుక్కుపోతున్న ప్రజలు**

**మహేశ్వరం, మే 8, ప్రభాతవార్త:** నలుగురు కూడితే చాలు, నలుగురు కలిస్తే చాలు ఉద్రిక్తతతో కూడిన మాటలు. పాకిస్థాన్, భారత్ మధ్య ఏమి జరగబోతుందనే విషయంపై మాట్లాడుకోవడ ం, పెళ్లిళ్లలో, పేరంటాల్లో, ఇతర శుభ కార్యాల్లో ఇవేచర్చలు. యుద్దంతో ఎప్పుడు ఏమి జరుగుతుందోనన్న భయందోళనలు కొనసాగుతున్నప్పటికీ కేంద్ర, రా ష్ట్రప్రభుత్వాలు మాత్రం ప్రజలు ఎవ్వరూ భయపడవలసిన పనిలేదనే భరోసాను మాత్రం కల్పిస్తున్నారు. ఇందులోభాగంగానే బుధవారం దేశవ్యాప్తంగా అన్నిరాష్ట్రాల్లో ప్రజలకు అవగాహన కలిపిస్తూ రాష్ట్ర రాజధాని నగరంలోని పలు ప్రాంతాల్లో మాక్ డ్రిల్ కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. ఈకార్యక్రమంతో ప్రజల్లో ఒక అవగాహన వచ్చింది. యుద్ధ వాతావరణ పరిస్థితులే నెలకొంటే అకస్మాత్తుగా దాడులు జరిగితే స్థానికంగా నివసించే ప్రజలు ఎలాంటి జాగ్రతలు తీసుకోవాలనే దానిపై శిక్షణలు ఇచ్చారు. దేశ భద్రతాదళాలు పహల్గామ్ ఉగ్రవాదులస్థావరాలపై రాత్రికిరాత్రే దాడులు నిర్వహించి అనేక మంది తీవ్రవాదులను హతమార్చడంతో దేశవ్యాప్తంగా అన్నివర్గాల ప్రజలు సంబరాలు నిర్వహించుకుంటున్నారు. పహల్గామ్‌లో ఉగ్రమూకలు చేసిన చర్యలను దేశవ్యాప్తంగా అన్ని రాజకీయపార్టీలు తీవ్రంగా ఖండించినప్పటికీ వరసగా దేశంలో జరుగుతున్న ఉగ్రదాడుల చర్యలను తిప్పికొట్టడంలో మనదేశ భద్రతాదళాలు ఎప్పటికప్పుడు ముందుకు సాగుతున్నప్పటికీ మనదేశంలో అక్కడక్కడ జరుగుతున్న ఉగ్రదాడులను ఎదుర్కోవడానికి భారతదేశం ముందుండటంతో ప్రజలు గర్వపడుతున్నారు. మునుముందు దేశవ్యాప్తంగా యుద్ధవాతావరణం మరింత తీవ్రంగా మారనుందా, లేక కొద్ది రోజుల్లో ముగుస్తుందా అనే విషయంపై కూడా ప్రజల్లో చర్చలు జరుగుతున్నాయి. దేశంలో యుద్ధం మరింత తీవ్రంగామారితే దేశంలోని ఏరాష్ట్రాల్లో దాడులు జరిగే ప్రమాదం ఉందనే దానిపై కూడా రక్షణశాఖలో పనిచేసిన సీనియర్ అధికారులు మేధావులు నిపుణులు యుద్ధంలో కొనసాగుతున్న సంఘటనలపై ఎప్పటికప్పుడు విశ్లేషణలు చేస్తూ ప్రజలకు సమాచారం అందిస్తున్నారు. కొన్ని టివి చానళ్లు తాజా సమాచారం అందిస్తూ ప్రజలను అప్రమత్తం చేస్తున్నాయి. దేశంలోని అన్ని ముఖ్యపట్టణాలు రాష్ట్రాల ప్రధాన నగరాలపై దాడులు జరిగే ప్రమాదమున్నదని ఈ నగరాలపై గట్టి నిఘా ఏర్పాటు చేయాలని కేంద్ర రక్షణశాఖ కూడా రాష్ట్ర ప్రభుత్వాలకు అదేశాలు జారీచేయడంతో రాష్ట్రప్రభుత్వాలు కూడా ముందు జాగ్రత చర్యలు చేపడుతున్నాయి. ఉభయ తెలుగు రాష్ట్రాలు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లోని దేశ రక్షణశాఖకు చెందిన డిఆర్‌డిఎల్, ఆర్‌సిఐ, ఎన్ఎఫ్‌సి, శ్రీహరికోటవంటి అంతరిక్ష తదితర విభాగాలకు చెందిన పరిశోధన సంస్థలవద్ద భారీగా బందోబస్తు ఏర్పాటు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రులు కూడా ఆదేశాలిచ్చిన విషయం తెలిసిందే. రెండుదేశాల మధ్య యుద్ధం ఎటువైపు దారితీస్తుందో అని ఉత్కంఠతగా దేశంలోని ప్రజలు అందరూ గమనిస్తున్నారు.

## కొనుగోలు కేంద్రాలు సద్వినియోగం చేసుకోవాలి

**-జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్**



కొనుగోలుకేంద్రాన్ని పరిశీలిస్తున్న అదనపుకలెక్టర్ లింగ్యానాయక్

**పెద్దేముల్, మే 8, ప్రభాతవార్త:** ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని, జిల్లాలో ఇప్పటి వరకు 12,275 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి రైతులకు సుమారుగా రూ.12 కోట్లు చెల్లించినట్లు జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ అన్నారు. గురువారం పెద్దేముల్ మండలంలోని మన్‌సాన్‌పల్లి, మంబాపూర్ గ్రామాలలోని ఐకెపి వరి కొనుగోలు కేంద్రాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా లింగ్యానాయక్ మాట్లాడుతూ ధాన్యం సేకరణ కేంద్రానికి వచ్చిన ధాన్యమును రైతుల నుంచి కొనుగోలు చేసి టాకింగ్ చేసిన విధంగా రైస్ మిల్లులకు వెంటనే పంపాలని ఇంచార్జ్‌లకు ఆదేశించారు. ఇప్పటికే వికారాబాద్ జిల్లాలో 128 వరి కొనుగోలుకేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇప్పుడే కోతలు మొదలైనట్లుగా తెలుపుతూ ఇప్పటివరకు కొనుగోలు చేసిన ధాన్యాన్ని రైస్ మిల్లర్లకు చేరవేసినట్లు ఆయన తెలిపారు. ఆకస్మిక తనిఖీలలో డిసిఎస్ఓ వి.మోహన్‌బాబు, జిల్లా మేనేజర్ మోహన్‌క్రిష్ణ తదితరులు ఉన్నారు.

## ప్రారంభమైన 13 ధాన్యం కొనుగోలు కేంద్రాలు

**-దొడ్డురకం, సన్నరకం ధాన్యం కొనుగోలు**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మే 8, ప్రభాతవార్త:** మేడ్చల్ జిల్లాలో 13ధాన్యం కొనుగోలుకేంద్రాలను ప్రారంభించటం జరిగిందని మేడ్చల్ జిల్లా పౌర సరఫరాల సంస్థ అధికారులు పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ధాన్యం కొనుగోలుకేంద్రాల వద్ద అన్ని ఏర్పాట్లు చేయటానికి పౌరసరఫరాల, వ్యవసాయశాఖ అధికారులు, సహకారశాఖ అధికారులు రైతులకు ఏర్పాట్లుచేయాలన్నారు. గురువారం వరకు జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా జిల్లాలో 212మంది రైతుల నుంచి 1161.880టన్నుల దొడ్డురకం ధాన్యం, 57మంది రైతుల నుంచి 247.200 టన్నుల సన్నరకం ధాన్యం కొనుగోలు చేయటం జరిగిందని వివరించారు. సన్నరకం వడ్లకు క్వింటాలుకు అదనంగా 500రూపాయలు బోనస్‌గా ఇవ్వటం జరుగుతుందన్నారు. రైతులు తమ ధాన్యం అమ్మిన 48గంటల్లోనే డబ్బులు వారి ఖాతాల్లో జమచేయటం జరుగుతుందన్నారు. తేమ,తాలు,మట్టిబెడ్డలు లేని నాణ్యత ప్రమాణాలు కల్గిన ధాన్యాన్ని రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకరావాలని సూచించారు. ఈవిషయంలో రైతులను జాగ్రత్త పర్చటానికి సంబంధిత ఎఇఓలకు ఆదేశాలు ఇవ్వటం జరిగిందన్నారు. రైతులకు కొనుగోలు కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు కల్పించటానికి చర్యలు తీసుకోవాలని జిల్లా సహకార అధికారిని ఆదేశించటం జరిగిందన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద తూకంయంత్రాలు, తార్పాట్లు, తేమ మీటర్లు ఏర్పాటు చేయాలని జిల్లా మార్కెటింగ్ అధికారిని ఆదేశించినట్లు పేర్కొన్నారు. అకాల వర్షాలతో వరిధాన్యం తడవకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవటానికి ఇన్‌చార్జిల ద్వారా రైతులకు సమాచారం అందించటం జరుగుతుందన్నారు. రైతుల నుంచి వరిధాన్యంను కొనుగోలు చేసిన వెంటనే వాటిని రైస్‌మిల్లులకు పంపించి రైతుల వారీగా ట్యాబ్‌లో ఎంట్రీచేయాలని ఇన్‌చార్జిలకు సూచించటం జరిగిందన్నారు. రైతులకు వెంటనే డబ్బులు చెల్లించటానికి రైస్ మిల్లులవారు ఆన్‌లైన్‌లో ఎంట్రీ చేయాలని, అలా చేస్తేనే వెంటనే రైతులకు డబ్బులు ఖాతాలో పడటానికి అవకాశం ఉంటుందని పౌరసరఫరా సంస్థ వారు పేర్కొన్నారు.

## రైతులకు విశిష్ట గుర్తింపు కార్డులు



రైతుల వివరాలను నమోదు చేస్తున్న అధికారులు

**కొడంగల్, మే 8, ప్రభాతవార్త:** ఆధార్‌కార్డు మాదిరిగానే రైతులకు 11అంకెలతో కూడిన విశిష్ట గుర్తింపు కార్డులను అందించేందుకు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమం కొడంగల్ మండలంలోని రుద్రారం గ్రామంలో గురువారం ప్రారంభమైంది. మొదటగా రుద్రారం గ్రామంలో ఏఈఓ శ్రీపతిరెడ్డి రైతుల నమోదు (ఫార్మర్ రిజిస్ట్రీ)ను చేపట్టారు. ఈసందర్భంగా ఏఈఓ మాటా్లడుతూ ప్రస్తుతం వ్యవసాయశాఖ అధికారులు రైతుల పేర్లు నమోదు చేసుకుంటున్నారని త్వరలో మీసేవలో కూడా అందుబాటులోకి వచ్చే అవకాశం ఉందని తెలిపారు. ఆధార్ కార్డుతో అనుసంధానమైన పట్టాదారు పాసుపుస్తకంలోని భూయాజమాన్య వివరాల నమోదు ద్వారా రైతులకు గుర్తింపు కార్డులు కేటాయించడం జరుగుతుందని వివరించారు. రైతుల కోసం కేంద్ర ప్రభుత్వం పిఎం కిసాన్ పంటల బీమా, మౌలిక సదుపాయాల కల్పనతోసహా పలుపథకాల అమలుకు తోడ్పడుతుందన్నారు. రైతుల వారీగా పంటల వివరాలు ఇతరత్రా సమాచారం ఇందులో ఉంటుందని ఆయన వివరించారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఏఈఓ పేర్కొన్నారు.

## సమాజాభివృద్ధిలో యువత భాగస్వాములు కావాలి

**-శ్రమదానంతో స్వచ్ఛందంగా పాల్గొని ఆదర్శంగా నిలవాలి**

**-తహసీల్దార్ వెంకటేష్ ప్రసాద్**



రోడ్డు పనులను చేయిస్తున్న తహసీల్దార్, ఎస్ఐ

**పెద్దేముల్, మే 8, ప్రభాతవార్త:** సమాజ అభివృద్ధిలో యువత భాగస్వాములు కావాలని మండల తహసీల్దార్ వెంకటేష్‌ప్రసాద్, ఎస్ఐ శ్రీధర్‌రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం పెద్దేముల్ మండలంలోని గాజీపూర్ నుంచి బుద్దారం వరకు గుంతలమయంగా మారిన రోడ్డును దాతల సహాయంతో మట్టి వేయించి ఆదర్శంగా నిలిచారు. ఈ సందర్భంగా తహసీల్దార్ వెంకటేష్‌ప్రసాద్, ఎస్ఐ శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతిది ప్రభుత్వమే చేయాలనే ఆలోచన విడిచి స్వచ్ఛందంగా సమాజాభివృద్ధిలో ముందుకు రావాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉచిత బస్సు, రూ. 500 గ్యాస్ సిలెండర్, రైతుబందు, ఉచిత కరెంటు, రుణమాఫీ, ఇందిరమ్మ ఇళ్లు తదితర సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని గుర్తుచేశారు. ప్రభుత్వం రోడ్డు నిర్మాణ పనులను చేపట్టడానికి కొంత సమయం ఉందని, అప్పటి వరకు బుద్దారం నుంచి మారెపల్లి వరకు గుంతలమయమైన రోడ్డును దాతల సహాయంతో బాగు చేయిస్తున్నామని అన్నారు. అభివృద్ధి కోసం మరికొందరు దాతలు ముందుకు రావాలని, ముందుకు వచ్చిన దాతలకు తగిన గుర్తింపు ఉంటుందని అన్నారు. సమాజం మనకు ఏమి ఇచ్చిందని కాదు సమాజానికి మనము ఏమి చేశామని తపన ప్రతి ఒక్కరిలో ఉండాలని అన్నారు. జిల్లాలోనే పెద్దేముల్ మండలాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరి సహాయం కావాలని, అందుకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి శ్రమదానంలో పాల్గొని అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. శ్రమదానం కోసం జెసిబి, ట్రాక్టర్లను ఏర్పాటు చేసిన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.

## షాద్‌నగర్ సిఎస్కే విల్లా కాలనీలో వివాదం

**-డివైడర్ల తొలగింపు, చెట్ల నరికివేతపై ఉన్నతాధికారులకు ఫిర్యాదులు**

**- ఆర్డీఓ, కమిషనర్, తహసీల్దార్‌లకు ఫిర్యాదులు చేసిన కాలనీవాసులు**



కమిషనర్‌కు ఫిర్యాదు చేస్తున్న కాలనీవాసులు

**షాద్‌నగర్ రూరల్, మే 8, ప్రభాతవార్త:** షాద్‌నగర్ పట్టణంలోని సిఎస్కే విల్లా కాలనీలో వివాదం నెలకొంది కాలనీ అభివృద్ధి కోసం ఏర్పాటు చేసుకునే కమిటీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో కొందరు వ్యక్తులు డివైడర్లు తొలగించడం, వాటి మధ్యలో ఉన్న చెట్లను నరికి వేయడంతో పలువురు కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈమేరకు పలువురు కాలనీవాసులు స్థానిక ఆర్డీఓకు, మున్సిపల్ కమిషనర్‌కు, తహసీల్దార్‌లకు ఫిర్యాదుచేశారు. అనంతరం కాలనీవాసులు మాట్లాడుతూ, సిఎస్కే విల్లాలో ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి కాలనీ అభివృద్ధికమిటీ ఎన్నికలు నిర్వహించడం ఆనవాయితీ అని, ఈసమయంలో అభివృద్ధి పనుల పేరుతో డివైడర్లను తొలగిస్తూ, పర్యావరణ పరిరక్షణకోసం నాటినచెట్లను నిర్దాక్షిణ్యంగా నరికివేయడంతో ఎలాంటి అనుమతులులేకుండా జరుగుతున్న ఈచర్యలపై కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తంచేశారు. ఫిర్యాదుచేసిన వారిలో బిజెపి పట్టణ అధ్యక్షుడు హరిభూషన్‌పటేల్, కాలనీవాసులు తదితరులు ఉన్నారు.

## విత్తన కంపెనీలలో టాస్క్‌ఫోర్సు తనిఖీలు

**-అనుమతి, నాణ్యత లేని విత్తనాలు తయారు చేస్తే చట్టరీత్యా కఠిన చర్యలు**

**-మేడ్చల్ జిల్లా వ్యవసాయ అధికారి చంద్రకళ**



తయారుచేసిన విత్తనాలను తనిఖీచేసిన జిల్లా టాస్క్‌ఫోర్సు అధికారులు

**శామీర్‌పేట, మే 8, ప్రభాతవార్త:** దేవరయాంజాల్‌లోని విత్తన కంపెనీలలో మేడ్చల్ జిల్లా టాస్క్‌ఫోర్సు టీమ్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. గురువారం శామీర్‌పేట మండలంలోని దేవరయాంజాల్‌లోని విత్తనకంపెనీలలో జిల్లా వ్యవసాయ అధికారి కె.చంద్రకళ ఆధ్వర్యంలో టాస్క్‌ఫోర్సు అధికారులు ఎం.శివకుమార్ ఎడి విత్తన ధృవీకరణ, మండల వ్యవసాయ అధికారి రమేష్, ఎస్ఐ ఎస్ఓటి కె.రోహిత్‌లు ఆకస్మికంగా సందర్శించి తనిఖీలు నిర్వహించారు. దేవరయాంజాల్‌లోని డెన్మార్క్ సీడ్స్, యూనివేజ్ సీడ్స్, మహికో కంపెనీ, బ్రహ్మపుత్ర సీడ్స్, సిరి సీడ్స్, కోరమండల్ కంపెనీల్లో తనిఖీలుచేసినట్లు జిల్లా వ్యవసాయాధికారిణి కె.చంద్రకళ తెలిపారు. ఈసందర్భంగా మేడ్చల్ జిల్లా వ్యవసాయాధికారిణి కె.చంద్రకళ మాట్లాడుతూ కంపెనీలవారు అనుమతి లేని, నాణ్యత లేని విత్తనాలు తయారు చేస్తే విత్తన చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టంచేశారు. ప్రతి కంపెనీ వారు నాణ్యమైన విత్తనాలు తయారు చేయాలని, స్టాక్ రిజిష్టర్స్ నిర్వహణ ఉండాలని, స్టాక్‌బోర్డులు ఏర్పాటు చేయాలని, అదే విధంగా విత్తన నిల్వలను కూడా అధికారులు తనిఖీలుచేసి పరిశీలించారు. విత్తన కంపెనీలలో జరిగిన తనిఖీలలో వారితోపాటు సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మావోయిస్టుల దాడిలో ఘట్‌కేసర్ జవాన్ మృతి

**ఘట్‌కేసర్, మే 8, ప్రభాతవార్త:** తెలంగాణ-చత్తీస్‌ఘడ్ రాష్ట్రాల సరిహద్దులో గురువారం మావోయిస్టులు జరిపిన ల్యాండ్‌మైన్ పేలుడులో ఘట్‌కేసర్‌కు చెందిన జవాన్ తిక్క సందీప్ మృతిచెందాడు. ఘట్‌కేసర్ మున్సిపల్ అంబేద్కర్ నగర్‌కు చెందిన తిక్క అశోక్ కుమారుడు సందీప్ పట్టుదలతో పోలీస్ ఉద్యోగం సంపాదించి ఎలైట్ ఫోర్స్ గ్రేహౌండ్స్‌లో జూనియర్ కమాండోగా విధులు నిర్వహిస్తున్నారు. ములుగు జిల్లా వాజీడు-పేరూర్ అటవీ ప్రాంతంలో సాధారణ గస్తీ నిర్వహిస్తుండగా మావోయిస్టులు ల్యాండ్‌మైన్ అమర్చి పేలుడుకు పాల్పడ్డారు. ఈదాడిలో ముగ్గురు గ్రేహౌండ్స్ జవాన్లు సందీప్, శ్రీధర్, పవన్‌కళ్యాణ్‌లు ప్రాణాలు కోల్పోయారు. ఘట్‌కేసర్ పట్టణానికి చెందిన తిక్క సందీప్ మావోయిస్టుల జరిపిన పేలుడులో మృతిచెందగా అంబేద్కర్ నగర్‌లో విషాదం అలముకుంది. సందీప్ మరణవార్త తెలుసుకున్న ఆయన కుటుంబసభ్యులు, స్నేహితులు భోరున విలపించారు. పోలీసులు సందీప్ తల్లి, భార్యకు సమాచారం ఇచ్చి ఘటన జరిగిన వరంగల్‌కు తీసుకువెళ్లి సందీప్ మృతదేహానికి పోస్టుమార్టమ్ చేయించారు. మృతుడు సందీప్ తండ్రి అశోక్ పది ఏళ్ల క్రితం చనిపోగా మూడు సంవత్సరాల క్రితం ప్రేమ వివాహం చేసుకున్నాడు. సందీప్ మృతికి సంతాపంగా మున్సిపల్ మాజీకౌన్సిలర్ కడుపోల్ల మల్లేశ్‌తోపాటు కాలనీ వాసులు అంబేద్కర్ విగ్రహం నుంచి ఎదులాబాద్ రోడ్డుపై నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు.

## ఈవిఎం గోదాంను పరిశీలించిన కలెక్టర్

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:



ఈవీఎం గోదాంను పరిశీలిస్తున్న కలెక్టర్ మనుచౌదరి

కలెక్టరేట్ సమీపంలోని ఈవిఎం గోదాంను సిద్దిపేట జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మనుచౌదరి గురు వారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నెల వారీ పరిశీలనలో భాగంగా గోదాం చుట్టూ తిరి గారు. లాగ్ బుక్ చెక్ చేసి విజిటర్స్ రిజిస్టర్‌పై సంతకం చేశారు. ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇం డియా మార్గదర్శకాల ప్రకారం సిసి కెమెరాల పనితీరు, పోలీసు అధికారులు 24 గంటల గట్టిబందో బస్తు ఏర్పాటు అలాగే రెవెన్యూ అధి కారులు తరుచూ గోదాం పరిసర ప్రాంతాన్ని పర్యవేక్షణ చేయాలని సూచించారు.

## సిఎంఆర్ఎఫ్ పేదలకు ఎంతో మేలు

### ఎమ్మెల్యే సునీతారెడ్డి

**నర్సాపూర్, మే 8 ప్రభాతవార్త :** సిఎంఆర్ఎఫ్‌తో పేదలకు ఎంతో మేలు కలుగుతుందని ఎమ్మెల్యే సునీతారెడ్డి అన్నారు. గురువారం నర్సా పూర్ పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో బాధితులకు సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేశారు. ఈ మేరకు నర్సాపూర్ పట్టణంలోని జగన్నాథ రావు కాలనీకి చెందిన శాంతకి ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన 18,500 చెక్కును ఎమ్మెల్యే సునీతా రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సి ఎం ఆర్ ఎఫ్ నిరుపేదలకు ఎంతో మేలు కలుగుతుందన్నారు. అత్యవసర చికిత్స కోసం ఈ సీఎంఆర్ఎఫ్ నిధి ఎంతగానో ఉపయోగపడుతుంది అన్నారు. ఈ మేరకు బాధితులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సునీతా రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నహీముద్దీన్, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు సత్యం గౌడ్, శివకుమార్, రమేష్, సద్దాం తదితరులు పాల్గొన్నారు.

## హత్నూర మండల పరిషత్‌ను జడ్పి సిఇఓ ఆకస్మిక తనిఖీ

**హత్నూర మే 8, ప్రభాతవార్త :** హత్నూర మండల పరిషత్ కార్యాలయాన్ని గురువారం జిల్లా పరిషత్ సీఈవో జానకిరెడ్డి తనిఖీ చేశారు. 2022-24, 2023-25 ఆర్థిక సంవ త్సరానికి సంబంధించిన వార్షికనివేదికలను పరి శీలించారు వీటికి సంబంధించిన రికార్డులను సీఈవో పరిశీలించారు. గత రెండు వార్షిక సంవత్సర సంబంధించిన చేపట్టిన పనులు ఇతర వివరాల గురించి ఎంపీడీవో శంకర్, సీఈవో జానకి రెడ్డికి వివరించారు. ఎంపీడీవో తో పాటు కార్యాలయం సిబ్బంది ఉన్నారు.



రికార్డు లను పరిశీలిస్తున్న సీఈఓ జానకిరెడ్డి




మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్

## ఆయిల్‌ఫామ్ సాగును ప్రోత్సహించాలి

### జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:

అయిల్ ఫామ్ సాగు అత్యంత లాభదయాకమని..జిల్లా టార్గెట్‌ను తప్పకుండా చేరుకునేలా రైతువేదికలో రైతులతో సమావేశాలు నిర్వహించి వారిని ప్రోత్సహించాలని జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ ఆదే శించారు. జిల్లా కలెక్టరేట్‌లో గురువారం జిల్లాలోని ఆయిల్‌ఫెడ్, వ్యవ సాయ, ఉద్యానవన శాఖ అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్ ఫామ్ సాగును అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుందని జిల్లాకు ఇచ్చిన 6500 ఎకరాల లక్ష్యాన్ని పూర్తిచేయాలన్నారు. రూ.300 కోట్లతో నిర్మాణంలో ఉన్న ఆయిల్ ఫామ్ కర్మాగారం సైతం జూన్‌లో పూర్తి అవుతుందన్నారు. గ్రామాల్లో ఆయిల్ ఫాం సాగుపై పెద్దఎత్తున ప్రచారం చేయాలన్నారు. ఆయిల్‌ఫాం సాగులో దశలు రైతులను ఎంపికచేయడం డిడికలెక్షన్లు, మార్కింగ్, డ్రిప్ ఫిట్టింగ్, మొక్కలు పెట్టే ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలన్నారు. సన్నకారు రైతులను ఆయిల్‌ఫాం వైపు మళ్లించాలన్నారు. వ్యవసాయ, ఉద్యానవన శాఖ, ఆయిల్‌ఫెడ్ కార్పొరేషన్ అధికారులు సమన్వయంతో వంద శాతం లక్ష్యాన్ని చేరేలా పనిచేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో వ్యవసాయ, ఉద్యానవన జిల్లా అధికారులు రాధిక, సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

### నకిలీ విత్తనాలు విక్రయిస్తే

## పిడియాక్ట్ అమలుచేస్తాం

### సిపి అనురాధ

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:

నకిలీ విత్తనాలతో రైతులను మోసం చేస్తే అక్రమార్కులపై పిడి యాక్ట్ అమలు చేస్తామని సిపి డా॥అనురాధ హెచ్చరించారు. గురువారం ఆమె మాట్లాడుతూ నకిలీ విత్తనాల రవాణా, విక్రయాలపై ప్రత్యేక నిఘా పెట్ట డంతోపాటు వాటిని అరికట్టేందుకు పోలీసు కమిషనరేట్‌లో టాస్క్‌ఫోర్స్ టీమ్స్ ఏర్పాటు చేసినట్లు వివరించారు. నకిలీ, కల్తీ విత్తనాల స్మగ్గింగ్‌పై డిజిపి ఆదేశాలమేరకు ఉక్కుపాదం మోపనున్నట్లు తెలిపారు. టాస్క్ ఫోర్స్ బృందాలు నకిలీ విత్తనాలను సరఫరా చేసే వారిని గుర్తించి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జిల్లాలో విత్తన, ఎరు వుల దుకాణాలను, గోదాంలను ఆకస్మికంగా తనిఖీలు చేసి అనుమానం వచ్చిన విత్తనాల శాంపిల్స్ వెంటనే పరీక్షలకు పంపించడం జరుగుతుం దన్నారు. లైసెన్సులు లేకుండా వ్యాపారం చేసేవారిపైనా కేసులు నమోదు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు వివరించారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు అందేలా చర్యలు తీసుకోవడంతోపాటు ప్రభుత్వ అనుమతి పొందిన సంస్థల నుంచి విత్తనాలను వినియోగించేలా ప్రతి పోలీసుస్టేషన్ పరిధిలో రైతులకు అవగాహన కల్పించడం జరుగుతుం దన్నారు. నకిలీ విత్తనాలు ఇతర రాష్ట్రాల నుంచి రాకుండా సరిహద్దు ప్రాంతాల్లో నిఘా ఏర్పాటుచేస్తున్నట్లు చెప్పారు. నకిలీ విత్తన అక్రమార్కు లపై పిడి యాక్టు అమలు చేయడానికి వెనుకడుగు వేయమన్నారు. నకిలీ విత్తనాలు కలిగి ఉన్న రైతులకు అమ్మడానికి ఎవరైనా ప్రయత్నించిన వెంటనే డయల్ 100 లేదా పోలీసు కమిషనరేట్ కంట్రోల్ రూమ్ 8712667100కు సమాచారం అందించాలన్నారు.


## ప్రతి ఒక్కరూ ఆపరేషన్ సిందూర్‌ను స్వాగతించాల్సిందే

### -ఎఫ్‌డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి

**గజ్వేల్, మే 8 (ప్రభాతవార్త):** ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్తాన్‌కు కేంద్రప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ సింధూర్‌తో ధీటుగా జవాబు చెప్పి భారతదేశ ఖ్యాతిని మరింత ఇనుమడింపజేసిందని రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు. గురు వారం గజ్వేల్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ దేశంలోని మహిళల నుదుటి సింధూరాన్ని దూరం చేసిన పాక్ ఉగ్రవాదు లపై ప్రధాని నరేంద్రమోడి చేపడుతున్న ప్రతి చర్యను స్వాగతించాల్సిం దేనని స్పష్టం చేశారు. ముఖ్యంగా దేశ సార్వభౌమత్వాన్ని ప్రశ్నించే ప్రతి ఒక్కరికి తగిన బుద్ధి చెప్పాల్సిన సమయం ఆసన్నమైందని తెలిపారు. ప్రస్తుత క్లిష్ట పరిస్థితుల్లో దేశ ఐక్యత, సమగ్రతకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ప్రధాని నరేంద్రమోడికి మద్దతు పలకాలని ఆకాంక్షించారు. అంతేకాకుండా పాక్ ఉగ్రవాదాన్ని తుదముట్టించేందుకు దేశ రక్షణ దళాలు చేపడుతున్న మెరుపు దాడులు ప్రశంసనీయమని కొనియాడారు. అదునుచూసి పాక్‌పై దెబ్బ కొట్టిన ప్రధాని నరేంద్రమోడి ఎత్తుగడల ముందు పాక్ సైన్యం, ఉగ్రమూకలు వెనుకడుగు వేయక తప్పలేదని చెప్పారు. అయితే పాకిస్తాన్ ఉగ్రమూకల్ని తుదముట్టించే వరకు సర్జికల్ స్ట్రైక్స్ కొనసాగించాలని అన్నారు. గంటసేపు భారత్ చేపట్టిన క్షిపణి దాడులతో పాక్ సైన్యం, ఉగ్రవాదులకు తగిన బుద్ధి చెప్పినట్లయ్యిందని పేర్కొన్నారు. 28 మందిని పొట్టన పెట్టుకున్న పాక్ ఉగ్రవాదులకు తగిన బుద్ధి చెప్పాలని దేశ ప్రజలు ముక్తకంఠంతో నినదిస్తున్నట్లు వివరించారు.

## శనైశ్వర జయంతికి మాజీ మంత్రికి ఆహ్వానం

**ఝురాసంగం, మే 8, ప్రభాతవార్త:** ఈ నెల 27వ తలేదీన మండల పరిధిలోని శ్రీదత్తగిరి ఆశ్రమంలో నిర్వహించే శనైశ్వర జయంతి ఉత్సవా లకు హాజరు కావాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావును ఆహ్వానిస్తూ మహామండలేశ్వర్,దత్తగిరి ఆశ్రమ పీఠాధిపతి సిద్దేశ్వరానందగిరి మహారాజ్ గురువారం ఆహ్వాన పత్రికను అందచేశారు. హైద్రాబాద్‌లోని తన్నీరు హరీష్‌రావు నివాసంలో ఆహ్వాన పత్రికలను అందచేసి కార్యక్రమానికి సాదరంగా ఆహ్వానించారు. శనైశ్వర జయంతి ఉత్సవాలకు హాజరవుతానని మాజీ మంత్రి హామి చేశారని సిద్దేశ్వరా నందగిరి మహారాజ్ పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ మంత్రి జోగు రామన్న, మాజీ కార్పొరేషన్ చైర్మన్ మఠం బిక్షపతిలు ఉన్నారు.



హరీష్‌రావుకు ఆహ్వాన పత్రికను అందచేస్తున్న సిద్దేశ్వరానందగిరి

# ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందేలా చూడాలి

### మెదక్ ఎంపి రఘునందన్‌రావు

**మెదక్ అర్బన్, మే 8, ప్రభాతవార్త:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందేలా చూడాలని మెదక్ పార్లమెంటు సభ్యులు మాధవనేని రఘునందన్‌రావు అధి కారులను ఆదేశించారు. గురువారం జిల్లా అభివృద్ధి సమ న్వయ, పర్యవేక్షణ కమిటీ(దిశ) జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో కలెక్టర్ రాహుల్‌రాజ్, అధ్యక్షతన కలె క్టరేట్‌లో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యా,వైద్యం, వ్యవసాయం, పరిశ్రమలు, పౌరసరఫరాల, ప్లానింగ్, సంక్షేమ, ఇరిగేషన్, గ్రౌండ్ వాటర్, ఆర్ అండ్ బి, నేషనల్‌హైవే, గ్రామీణ అభివృద్ధి, శాఖల అభివృద్ధి కార్యక్రమాల లక్ష్యాలు క్షేత్రస్థాయిలో తీసుకుంటున్న చర్యలపై సుదీర్ఘంగా సమీక్షించారు, ముందుగా గత దిశ సమావేశంలో చర్చించిన అంశాలపై తీసుకున్న చర్యలపై అధికారులను ప్రశ్నచారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు జిల్లాలో ప్రజలకు అందజేయడంలో అధికారులు చిత్తశుద్ధితో వ్యవహరించాలని ప్రతి పథకానికి సంబంధించి విస్తృత ప్రచారం కల్పించి ప్రజలలో అవ గాహన పెంపొందించి పథకాలు అందేలా చూడాలన్నారు. విద్యాశాఖద్వారా ప్రభుత్వ బాలికల పాఠశాలలో మరుగు దొడ్లు నిర్మాణం చేపట్టి, ఉపయోగంలోకి తీసుకురావాల న్నారు, ప్రభుత్వ పాఠశాలల్లో మరుగుదొడ్ల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టిసారిస్తూ, క్లీన్ చేయడానికి క్లీనింగ్ యంత్రాన్ని ప్రయోగాత్మకంగా మన జిల్లాకు మంజూరు చేస్తామని ఎంపీ హామీ ఇచ్చారు, ఐసిడిఎస్ టీచర్ల ద్వారా పదవ తరగతిలో పాసైన విద్యార్థినీవిద్యార్థులను ఇంటర్మీడియట్ లో జాయిన్ అయ్యేవిధంగా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. వైద్య ఆరోగ్యశాఖ ద్వారా సబ్ సెంటర్స్ 20 లక్షల వ్యయంతో నిర్మించి తలపెట్టిన టెండర్ దశలో ఉన్న వాటికి 20 లక్షల వ్యయం సరిపోవటం లేదని




మాట్లాడుతున్న రఘునందన్‌రావు, హాజరైన అధికారులు

అదనపు నిధుల కోసం కేంద్ర ప్రభుత్వం ద్వారా చర్యలు తీసుకుంటామన్నారు. మెదక్ మెడికల్ కాలేజీకి ఫ్యాకల్టీ.. ఇన్ఫ్రాస్ట్రక్చర్, లేప్రోస్కోపీ కావాలని, ఈ సమావేశంలో మెడికల్ సూపరింటెండెంట్ ఎంపీ దృష్టికి తీసుకొచ్చారు. గుమ్మడిదల నర్సాపూర్ మెదక్ నేషనల్ హైవే 765డి సంబంధిత వివరాలను అడిగి తెలుసుకున్నారు, నర్సా పూర్ గుమ్మడిదల 4 లైన్ల రోడ్ 2025.26 లో శాంక్షన్ అవుతుందని తెలిపారు, నేషనల్ హైవే ద్వారా చేపట్టిన మెదక్ సిద్దిపేట రోడ్డు, స్టేజ్ వన్ ఫారెస్ట్ క్లియరెన్స్ విష యంలో నేషనల్ హైవే, ఫారెస్ట్ అధికారుల సమన్వయం తో ప్రణాళికబద్ధంగా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా వ్యవసాయ శాఖ ద్వారా ఆర్గానిక్ ఫామింగ్, వ్యవసాయ పనిముట్లుపై రైతులు మొగ్గుచూపేలా అవగాహన సద స్సుల ద్వారా విస్తృత ప్రచార కల్పించాలని ఎంపీ ఆదే శించారు. జిల్లా పౌరసరఫరాలశాఖ ద్వారా రేషన్‌కార్డుల వివరాలు రేషన్ కార్డు లబ్ధిదారులకు పారదర్శకంగా సన్న బియ్యం సరఫరా, రైస్‌మిల్లుల్లో తనిఖీ వివరాలు పిడిఎస్ బియ్యం అమ్ముకున్న విషయంలో కేసు నమోదు, మిల్లు లను సీజ్ చేయడం సంబంధిత విషయాలను సుదీర్ఘంగా చర్చించారు. జిల్లా పరిశ్రమల శాఖ ద్వారా పీఎం విశ్వ కర్మ పథకం అమలుతీరును అడిగి తెలుసుకున్నారు. జిల్లా సంక్షేమశాఖ ద్వారా చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకా లను జిల్లాలో అంగన్వాడి సెంటర్స్ ద్వారా చిన్న పిల్ల లకు నాణ్యమైన పౌష్టికాహారం అందిస్తున్నామని బాల్య వివాహాలను నిర్మూలించడానికి జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకుంటున్నామన్నారు. జిల్లా పంచాయతీ అధికారి ద్వారా ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజనతో మోడల్ సోలార్ గ్రామాన్ని గుర్తించే ప్రక్రియ వేగవంతం చేయాలని ఆదేశించారు, ఈ పథకం కింద, గృహాలకు వారి పైకప్పులపై సౌర ఫలకాలను ఏర్పాటు చేసుకోవడానికి సబ్సిడీని అందిస్తారని సమర్థ నిర్వహణకు తగు సూచనలు చేశారు. విద్యుత్ శాఖ ద్వారా ఇంటిగ్రేటెడ్ పవర్ డెవలప్మెంట్ పథకం అమలు తీరును అడిగి తెలుసుకున్నారు. ఇరిగేషన్ శాఖ ద్వారా త్రిబుల్ ఆర్ పథకం అమలు, మిషన్ భగీరథ ద్వారా తాగునీటి సరఫరా, భూగర్భ జల శాఖ ద్వారా ప్రస్తుతం ఉన్న భూగర్భ జలాల పరిస్థితి, గ్రౌండ్ వాటర్ తగ్గకుండా తీసుకోవాల్సిన చర్యలు, అన్ని ఇండ్లలో ఇంకుడు గుంతల నిర్మాణం ప్రజలను ప్రోత్సహించాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ దిశ సమావేశంలో చర్చించిన అంశాలపై అధికారులతో సమావేశాలు నిర్వ హించుకుని కేంద్ర అభివృద్ధి పథకాల పురోగతిపై చర్యలు తీసుకుంటామన్నారు.

ఈ కార్యక్రమంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ అంజిరెడ్డి, ఇంచార్జ్ అదనపు కలెక్టర్ భుజంగరావు, డిఆర్డిఓ పిడి శ్రీనివాసరావు, ఎఫ్బి ఎం డైరెక్టర్ సురేష్ బాబు ముఖ్య అతిథిగా, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



గీత కార్మికులతో మాట్లాడుతున్న ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు

## మామూళ్లు చెల్లిస్తారా ? కేసులు పెట్టమంటారా?

### సంగారెడ్డి ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారుల బెదిరింపులు!

**హత్నూర, మే 8 ప్రభాతవార్త :** తనిఖీల పేరుతో మామూళ్ల వసూళ్లకు పాల్పడుతున్న సంగారెడ్డి ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారుల పనితీరు హత్నూర మండలంలో కలకలం రేపుతుంది. ప్రతి సంవత్సరం రెండు విడతలుగా ఇచ్చే మామూలు ఇవ్వడంలో ఆలస్యం కావడంతో నేరుగా దుకా ణాల వద్దకేవచ్చి వసూళ్లకు పాల్పడుతున్నారని, రెండురోజుల్లోగా మామూలు చెల్లించకుంటే కేసు నమోదుచేస్తామని దుకాణాలు ఎలా నిర్వహిస్తారో చూస్తా మంటూ బెదిరింపులకు పాల్పడడంతో గురైన కొందరు గీత కార్మికులు ప్రభాతవార్తతో తమ ఆవేదన వ్యక్తం చేసుకున్నారు. సంగారెడ్డి ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌కు చెందిన సీఐ గాంధీ, ఎస్ఐ యాదయ్య సిబ్బందితో బుధ వారం హత్నూర మండలంలోని పలు గ్రామాల్లో తనిఖీల పేరుతో, తమకు రావలసిన రెండు విడతల మామూళ్లు వెంటనే చెల్లించాలని హుకుం జారీ చేసినట్లు వారు తెలిపారు. రెండు రోజుల సమయం ఇస్తున్నామని ఆలోగా చెల్లించాల్సిన మామూళ్లు బకాయాలు చెల్లించాలని, లేనిపక్షంలో ఇబ్బం దులు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారని వారు ఆరోపించారు. సంవ త్సరానికి రెండు విడతలుగా డబ్బులు ఇవ్వాలని, ఒక్కో విడతకు రూ. 6000 చొప్పున, రెండు విడతలకు పన్నెండు వేలు చెల్లించాలని హుకుం జారీ చేశారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే కల్లు విక్రయాలు తగ్గిపోయాయని అంత చెల్లించుకోలేమని ప్రాధేయపడిన రెండు రోజుల గడువు ఇచ్చి వెళ్లిపోయారని వారు తెలిపారు. ఈ విషయమై సంగారెడ్డి ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ గాంధీని వివరణ కోరగా ప్రభుత్వ ఆదేశాల మేరకు తనిఖీలు నిర్వహించామని, మామూలు చెల్లించాలని అడగలేదని, ఎవరిని బెదిరించలేదని అన్నారు.

## వరదరాజస్వామి ఆలయానికి రూ.25వేల విరాళం

**మర్కుక్, మే 8 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని వరదరాజ్‌పూర్ గ్రామంలోగల పురాతన దేవాలయమైన భూనీల సమేత వరదరాజస్వామి దేవాలయ పునర్నిర్మాణంలో భాగంగా గురువారం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మర్కుక్ కరుణాకర్‌రెడ్డి రూ.25వేల విరాళాన్ని పురోహితులు వరదాచార్యులుకు అందజేశారు.కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గోపాలకృష్ణ, మాజీ సర్పంచ్ లక్కాకుల నరేష్, బిఆర్ఎస్ నాయకులు సాయిని మహేష్, సుధాకర్‌రెడ్డి, ఇటిక్యాల మాజీ సర్పంచ్ చంద్రశేఖర్‌గుప్త పాల్గొన్నారు.



విగ్రహప్రతిష్టాపనలో పాల్గొని పూజలుచేస్తున్న హనుమంతరావు

## ఘనంగా జలాది వాసంగ హోమాలు

### పాల్గొన్న మల్కాజ్‌గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు

**నర్సాపూర్, మే 8 ప్రభాతవార్త :** పట్టణంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వ ర్యంలో నిర్మించిన శ్రీవాసవీ కన్యకా పరమేశ్వరి మాత విగ్రహ ప్రతిష్ట కార్య క్రమంలో మూడవరోజు గురువారం జలాది వాసనంగ హోమాలు ఘనంగా నిర్వహించారు. అంతేగాక వేదపండితుల ఆధ్వర్యంలో స్థాపిత దేవారాధన, జలాధివాసాంగ హోమాలు, మహాస్నాపనం, మూలమంత్ర ఆహ్వానం, పల పుష్ప ధాన్య శయ నాదివాసములు, రాజోపచార పూజ, నామ సంకీర్తనలు వంటి ప్రత్యేక పూజలు ఆర్యవైశ్య సంఘ సభ్యులు మహిళలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మల్కాజ్‌గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, మెదక్ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులుగౌడ్, మున్సిపల్ మాజీ చైర్మన్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మురళి యాదవ్, బిజెపి పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షులు వాల్ దాస్ రాధా మల్లేష్ గౌడ్ తదితర వివిధ పార్టీల రాజకీయ నాయకులు వేరువేరుగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఇమ్మడి శ్రీనివాస్ గుప్తా, ప్రధాన కార్యదర్శి మల్లేశం గుప్తా, కోశాధికారి హరీష్ గుప్తా, జిల్లా నాయకులు శ్రీనివాస్ గుప్తా, సభ్యులు వెంకన్న గుప్తా, జ్ఞానేశ్వర్ గుప్తా, ప్రభూ శంకరు గుప్తా, ప్రవీణ్ గుప్తా, కొత్త శ్రీనివాస్ గుప్తా, నవీన్ గుప్తా, ఆర్యవైశ్య సంఘం సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ సిందూర్‌తో ఉగ్రవాదుల్లో గుబులు

### -బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యుడు బలరాం

రామచంద్రాపురం, మే 8, ప్రభాతవార్త:

ఆపరేషన్ సింధూర్‌తో ఉగ్ర వాదుల్లో గుబులు పుట్టుకు వచ్చిందని భారతీయ జనతా పార్టీ జిల్లా కౌన్సిల్ సభ్యులు, శ్రీబాలాజీ ఫౌండేషన్ చైర్మన్ బలరాం అన్నారు. గురు వారం బలరాం మాట్లాడుతూ ఉగ్రవాదం, ఉన్మాదం ఏ రూపంలో ఉన్నా ప్రపంచ మానవాళికి నష్టమే తప్ప ఒనగూరే ప్రయోజనం శూన్యమన్నారు. ఆపరేషన్ సింధూర్‌ను లెఫ్టినెంట్ కల్నల్ సోఫియా ఖురేషి, వింగ్ కమాం డర్ వ్యోమికా సింగ్‌ల నేతృత్వంలో చాకచక్యంగా వీరోచితంగా సక్సెస్ చేశారని కొనియాడారు. ఆపరేషన్ సిఃధూర్‌లో పాల్గొన్న ప్రతి జవానుకు భారతీయుడు రుణపడి ఉంటారని గుర్తు చేశారు.

# ప్రభుత్వ పాఠశాలలో టాయిలెట్స్ నిర్మించాలి

### సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

**సంగారెడ్డి మున్సిపాలిటీ, మే 8, ప్రభాతవార్త :** జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో తప్పనిసరిగా టాయిలెట్స్ నిర్మించాలని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అధికారులను ఆదేశిం చారు. పంచాయతీరాజ్, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, మిషన్ భగీరథ, విద్య, వైద్య ఆరోగ్య, మహిళ శిశు సంక్షేమ శాఖల అధికారులతో కలెక్టర్ కార్యాల యంలోని సమావేశ మందిరంలో గురువారం జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో టాయిలెట్స్ నిర్మాణం చేపట్టా లన్నారు. టాయిలెట్స్ లేని పాఠశాలల్లో తప్పనిసరి గా ఒక నెలలో పూర్తిచేయాలని ఆదేశించారు. 40 మంది విద్యార్థులు ఒక టాయిలెట్, 30 మంది విద్యా ర్థినులకు ఒక టాయిలెట్ లెక్కన విద్యార్థుల సంఖ్య ప్రకారం నిర్మించాలన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న పాఠశాలల్లో వంట గది, ప్రహరీ గోడ నిర్మాణం చేయాలని చెప్పారు. గ్రామాల్లో సీసీ రోడ్లు పూర్తి చేయాలని, గురుకుల పాఠశాల, కళాశాలలో వాటర్



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

ట్యాంక్‌ను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. గురుకుల విద్యా సంస్థలకు, అంగన్‌వాడీ కేంద్రాలకు మిషన్ భగీరథనీరు సరఫరా చేయాలన్నారు. వివిధ పెండింగ్ పనులు పూర్తి చేయడానికి అధికారులు పాఠశాలకు వచ్చినపుడు ప్రధానోపాధ్యాయులు అందుబాటులో ఉండాలన్నారు. భవనాలు లేని పంచాయతీలకు వెంటనే నిర్మించాలన్నారు. గ్రామా ల్లో అంగన్‌వాడీ కేంద్రాల భవనాలు నిర్మించాల న్నారు. అధికారులు అంగన్‌వాడీ కేంద్రాలను సంద ర్శించి తనిఖీ చేయాలని తెలిపారు. సిడిపిఓలు, సూపర్‌వైజర్లతో సమీక్ష నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, జడ్పీ సీఈవో జానకిరెడ్డి పంచాయతీ అధికారి సాయిబాబా, పిడి డిఆర్డిఏ జ్యోతి వైద్య అధికారి గాయత్రిదేవి, ఏఈ డిఈలు సంబంధిత శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



వివరాలు వెల్లడిస్తున్న గ్రామస్తులు

## ఇథనాల్ నిర్మాణ పనులు నిలిపివేయాలి

### జిల్లా కోర్టు మధ్యంతర ఉత్తర్వులు

ఆనందం వ్యక్తం చేస్తున్న గ్రామస్థులు

**బెజ్జంకి, మే 8, ప్రభాతవార్త :** మండల పరిధిలోని గుగ్గిళ్ల, తిమ్మాయి పల్లి గ్రామ శివారులోగల సర్వే నం:557,559/ఎ/2,567/ఎ/3లో గల భూమిలో చేపట్టిన ఇథనాల్ కర్మాగార పనులను నిలిపివేమాలని గుగ్గిళ్ల, తిమ్మాయిపల్లి గ్రామస్థులు కమిటీగా ఏర్పడి జిల్లా కోర్టులో పిటిషన్ దాఖలు చేసినట్లు తెలిపారు. ఈ పిటిషన్‌ను పరిశీలించి 10-6 వరకు ఇథనాల్ కర్మాగార నిర్మాణ పనులు తాత్కాలికంగా నిలిపివేయాలని జిల్లా కోర్టు న్యాయమూర్తి సాయిరమాదేవి మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసినట్లు గ్రామ పరిరక్షణ కమిటీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో కమిటీ సభ్యులు మాట్లాడారు. గ్రామ శివారుల్లో ఇథనాల్ కర్మా గారం వల్ల అనేక నష్టాలు వాటిల్లుతున్నాయని వెంటనే చర్యలు తీసుకొని పనులను నిలిపివేయాలని అధికారులకు, ప్రజాప్రతినిధులకు ఎన్నిసార్లు వినతిపత్రాలు అందజేసిన పట్టించుకోలేదన్నారు. గ్రామాన్ని కాపాడుకోవా లనే ఉద్దేశంతో కమిటీగా ఏర్పడి ముందుకు వెళ్తున్నామని మొదటి ప్రయ త్నంలోనే జిల్లా న్యాయమూర్తి మా ఆవేదనను గుర్తించి ఇథనాల్ కర్మాగారం నిర్మాణ పనులను తాత్కాలికంగా నిలిపివేయాలని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయడం అనందంగా ఉందన్నారు.ఇథనాల్ కర్మగారాన్ని వెంటనే పూర్తిస్థాయిలో నిలిపివేసి ఇరు గ్రామాలను కాపాడుకుంటామన్నారు.

### దేశ సమైక్యతకు, సైనికుల ఆత్మస్థైరానికి

## భంగం కలిగిస్తే సహించేది లేదు

### మెదక్ ఎంపి రఘునందన్‌రావు

సిద్దిపేట రూరల్, మే 8, ప్రభాతవార్త :

దేశ సమైక్యతకు, సైనికులా ఆత్మస్థైరానికి భంగం కలిగిస్తే సహించేది లేదని మెదక్ ఎంపి రఘునందన్‌రావు అన్నారు. జిల్లా కేంద్రంలో గురువారం ఆయన బిజెపి జిల్లా అధ్యక్షులు బైరి శంకర్ ముదిరాజ్‌తో కలిసి విలేకరులతో మాట్లాడారు. పాకిస్తాన్ దేశంపై దాడికి ప్రయత్నిస్తే సైన్యం ధీటుగా బదులిచ్చిందన్నారు. దేశ గగన తలంలోకి ప్రవేశించడం గగనమనే విధంగా సైనికులు ప్రహార కాస్తూ దాడులను తిప్పికొడు తున్నారని తెలిపారు.ఫ్రీడం ఆఫ్ స్పీచ్ పేరిట సైన్యం విరోచిత పోరా టానికి భంగం కలిగేలా వ్యాఖ్యాలు చేసిన వార్తలు ప్రచరించిన సోషల్ మీడియా వేదికగా వెల్లడించిన సహించేది లేదన్నారు. అపరేషన్ సిందూర్ భారతమాత నుదట సిందూరమేనని భారత మహిళల నుదిటి సిందూర మేనని తెలిపారు. దేశ సార్వభౌమత్వానికి భంగం కలిగిస్తే దేశ పొలిమేర మేరల వరకు తరిమికొడుతామన్నారు. పహల్గాంలో ఉగ్రవాదులకు అండగా నిలిచిన వారికి తగిన గుణపాఠం తప్పదన్నారు. యుద్ధ సమ యంలో సైన్యాన్ని తక్కువ చేసి చూపించడం సరికాదన్నారు. సమావేశంలో బిజెపి నాయకులు బాసంగారి వెంకట్, కాసనగొట్టు సంతోష్, కొత్తపల్లి వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపి రఘునందన్‌రావు